


ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలసి కృతజ్ఞత లు తెలిపిన సమాచార హక్కు చట్టం కమిషనర్ దేశాల భూపాల్, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ లు

## ముఖ్యమంత్రిని కలసి ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్, దేశాల భూపాల్ లు

బుద్వేల్ , మే13(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ నియోజకవర్గానికి చెందిన న్యాయవాది దేశాల భూపాల్ రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ గా నియమితులు కావడం సంతోషంగా ఉందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ అన్నారు. సమాచార హక్కు చట్టం కమిషనర్ గా నియమితులైన దేశాల భూపాల్ తో కలసి మంగళవారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ని ఆయన నివాను లో కలసి కృతజ్ఞతలు తెలియజేశారు. దేశాల భూపాల్ గడిచిన 35 సంవత్సరాలుగా తనకు పరిచయం అని, ఆయన బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం, సామాజిక సేవలో చురుకుగా పనిచేసారన్నారు . న్యాయవాదిగా ఆయన సేవలందిస్తున్నారన్నారు. విద్యావంతుడు, న్యాయవాదిగా ఉన్న దేశాల భూపాల్ ను ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ గా నియమించడం సంతోషించదగ్గ విషయమన్నారు.



వినాయక్ నగర్ శ్మశాన వాటిక ను పరిశీలిస్తున్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

## వినాయక్ నగర్ స్మశాన వాటికలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు సిద్ధం చేయండి

బుద్వేల్, మే13(ప్రభాత ఉదయం): మైలార్దేవుపల్లి డివిజన్ వినాయకనగర్ కాలనీ లో స్మశానవాటిక స్థలం కబ్జా కాకుండ స్థానికులు చొరవ తీసుకోవాలని మైలార్దేవుపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. వడ్డెర సంఘం సభ్యుల విజ్ఞప్తి మేరకు మంగళవారం ఆయన వినాయక్ నగర్ స్మశానవాటికను సందర్శించారు. స్మశానవాటికలో ప్రహరీగోడ, వెయిటింగ్ హాల్, బోరు, మంచినీటి సౌకర్యం, మరుగుదొడ్ల నిర్మాణం తదితర పనులు చేయాలని అధికారులకు సూచించారు. అందుకు కావాల్సిన ప్రదిపాదనలు సిద్ధం చేయాలన్నారు. తాను ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకువెళ్లి నిధులు మంజూరు చేసేలా చర్యలు తీసుకుం టానన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు సంపంగి నర్సింహ్మా. సువంగి బాల్ రాజ్, శ్రీను, బోధన్ హరిక్రిష్ణ, బోధన్ శ్రీను. భోధన్ రాజు, పల్లె ప్రసాద్. సురేశ్, ఎన్ను శ్రీనివాస్ రెడ్డి, ఎన్ను శంకర్ రెడ్డి , దండుగుల ప్రసాద్, ఇంద్ర తదితరులు పాల్గొన్నారు.

## జన్యు సంబంధ రక్త రుగ్మతలపై అవగాహన కలిగి ఉండాలి



శిక్షణలో పాల్గొన్న వైద్య సిబ్బంది



డాక్టర్లు, సంస్థ సభ్యులు

బుద్వేల్, మే13(ప్రభాత ఉదయం) : జన్యు సంబంధ రక్త రుగ్మతల (జెనెటిక్ బ్లడ్ డిజార్డర్స్) పై నర్సులు, ల్యాబ్ టెక్నిషియన్లకు అవగాహన కలిగి ఉండటం మంచిదని మల్కాజిగిరి జిల్లా, కీసర డివిజన్ డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ బానోత్ సత్యవతి అన్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ శివరాం పల్లి రాఘవేంద్ర కాలనీ లో గల తలసేమియ సికిల్ సెల్ సోసైటీ ఆధ్వర్యంలో మంగళవారం జన్యు సంబంధ రక్త రుగ్మతలపై వైద్య సిబ్బందికి శిక్షణ, అవగాహన తరగతులు నిర్వహించారు. ప్రముఖ వైద్య నిపుణులతో శిక్షణ కార్యక్రమాలను చేపట్టారు. తలసేమియా సికిల్ సెల్ అనీమియా నిర్ధారణ. నిర్వాహణ లో పాటు తాజా పరిణామాలపై అవగాహన కలిగి ఉండటం మంచిదన్నారు. నిరంతర వైద్య విద్యను అభ్యసించాల్సిన అవసరం వైద్య రంగంలో ఉన్న ప్రతి ఒక్కరికి ఉందన్నారు. తలసేమియ సికిల్ సెల్ సోసైటీ కార్యదర్శి డాక్టర్ సుమన్ జైన్ మాట్లాడుతూ, తలసేమియ, సికిల్ సెల్ అనీమియా పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉం డటం మంచిదన్నారు. జన్యు సంబంధమైన రక్త రుగ్మతలతో బాధపడుతున్న వ్యక్తులకు ముం దస్తు రోగ నిర్ధారణ అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో తలసేమియ సికిల్ సెల్ సోసైటీ ఉ పాధ్యక్షురాలు కోటపల్లి రత్నవల్లి, వైదాధికారి డాక్టర్ కె. సరోజ, డాక్టర్ వి.సంధ్య, డాక్టర్ ఎం.మమత తదితరులు పాల్గొన్నారు.



దేవాలయ ప్రతిష్ఠ కార్యక్రమ పత్రిక ను చదువుతున్న వేద పండితులు

## హైదర్‌గూడలో ఈ నెల 23న నల్ల పొచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన

బుద్వేల్, మే 13(ప్రభాత ఉదయం): అత్తాపూర్ డివిజన్ హైదర్‌గూడలోని శ్రీ నల్ల పోచమ్మ దేవాలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలను ఈ నెల 21వ తేదీ నుంచి 23వ తేదీ వరకు ఘనంగా నిర్వహిస్తున్నట్లు బాబు జగ్జీవన్‌రామ్ యూత్ అసోసియేషన్ సభ్యులు, ప్రణవ భక్త సమాజం సభ్యులు తెలిపారు. ఈ మేరకు మంగళవారం దేవాలయ ఆవరణలో మహోత్సవాల పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవాలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భారీ ఏర్పాట్లు చే స్తున్నామన్నారు. దేవాలయంతో పాటు చుట్టు పక్కల ప్రాంతాలను వివిధ రకాల పూలు, విద్యుత్ దీపాలను అందంగా ముస్తాబు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ నెల 21వ తేదీన బుధవారం ఉదయం 8 గంటలకు గణపతి పూజ, పుణ్యాహవాచకం, మాతకపూజ, గోపూజ, పంచగవ్యప్రసన్యం ధీక్షారాధన, అఖండ దీపారాధన, యాగశాల ప్రవేశం, సాయంత్రం 5 గంటల నుంచి వివిధ పూజలు ఉంటాయన్నారు. అలాగే 22వ తేదీన మండప పూజలు, మూలమంత్ర జపం రుద్ర హెూమం, క్షీరాధ్వసం, జలదివాసం, హెూమాలు, సాయంత్రం 5 గంటకు మూల మంత్ర హెూమాలు, ఫల పున్వది శయాదివాసలు, 23వ తేదీన శుక్రవారం ఉ దయం 5 గంటలకు మండప పూజలు, హెూమాలు, అగస్యసంగర్తనాసం రత్న న్యాసం, బోజన్యాసం, ధాతున్యాసం, ఉదయం 7.36 నిమిషాలకు యంత్ర ప్రతిష్ట, విగ్రహప్రతిష్ట, కలశ ప్రతిష్ట, ఉదయం 9 గంటలకు కళాణ్యాసం, నేత్రమేళనం, 10 గంటలకు బలిప్రధానం, ధేను దర్శశనం జయ్యాదిహెూమం, పూర్ణాహుతి, 11 గంటలకు కుంభాభిషేకం, బ్రహ్మణ ఆశీర్వచనం, హారతి, మంత్రపుష్ప తీర్థప్రసాద వినియోగం, మహాఅన్నతర్పణం, 12 గంటలకు మహా అన్నదానం ఉంటాయన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విగ్రహ ప్రతిష్టపన మహోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాబు జగ్జీవన్‌రామ్ యూత్ అసోసియేషన్ సభ్యులు, హైదర్‌గూడ ప్రణవ భక్త సమాజం సభ్యులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**ఈ నెల 10వ తేదీన పీడీపీ నుంచి చింతల్మెట్ వెళ్లే మార్గంలో గల డి మార్ట్ ముందు గుర్తు తెలియని వ్యక్తి ట్రై సైకిల్ పై కూర్చుని మరణించి కనిపించాడు.స్థానికులు అత్తాపూర్ పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీకి తరలించారు. అతనికి సంబందించిన వారు ఎవరు రాలేదు. ఆచూకి తెలిసిన వారు ఎవరైన ఉంటే అత్తాపూర్ పోలీస్ స్టేషన్ లో సంప్రదిం చాలని పోలీసులు తెలిపారు.**
**బుద్వేల్, ప్రభాత ఉదయం**





గంజాయి కలిగి ఉన్న వ్యక్తిని అరెస్ట్ చేసిన ఎక్సైజ్ పోలీసులు

## గంజాయి విక్రయించడానికి తీసుకువెళ్తున్న వ్యక్తిపై కేసు నమోదు

బుద్వేల్, మే 4(ప్రభాత ఉదయం): హైదర్ గూడ పిల్లర్ నెంబర్ 240 వద్ద మంగళవారం ఎండు గంజాయి కలిగి ఉన్న ఒడిస్సా ప్రాంతానికి చెందిన సుదీప్ కుమార్ జెనా అనే వ్యక్తిని శంషాబాద్ ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. అతని వద్ద నుంచి 11.825 గ్రాముల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. వివరాలను శంషాబాద్ ఎక్సైజ్ ఇన్స్ పెక్టర్ గంద్ర దేవేందర్ రావు వెల్లడించారు. రంగారెడ్డి జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ దశరథ, ఉన్నతాధికారులు క్రిష్ణప్రియ, శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు రాజేంద్రనగర్ సర్కిల్ ప్రాంతంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. ఆ డ్రైవ్ లో పీవీ నర్సింహ్మారావు పిల్లర్ నెంబర్ 240 వద్ద ఎండు గంజాయి తో కనిపిం చిన సుదీప్ కుమార్ జెనా ను అరెస్ట్ చేయడం జరిగింది. అతను ఆరాంఘర్, చింతలమెట్ ప్రాం తాలలో ఆ గంజాయిని విక్రయించడానికి తీసుకువెళుతున్నట్లు తెలిపారు. అతనిపై ఎన్డీపీఎస్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని ఇన్స్పెక్టర్ దేవేందర్ రావు తెలిపారు.

## శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం కమిటీ ప్రమాణ స్వీకారానికి పలువురిని ఆహ్వానించిన కమిటీ సభ్యులు



కూకట్‌పల్లి,మే 13 (ప్రభాత ఉదయం) కూకట్ పల్లి గ్రామంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం ఈనెల 16న కమిటీ ప్రమాణ స్వీకరణ మహోత్సవానికి గొట్టిముక్కల వెంకటేశ్వర రావు తో కలిసి, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీష్ గౌడ్ నివాసం లో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించిన కూకట్ పల్లి సీతారామచంద్ర స్వామి దేవస్థానం నూతన కమిటీ సభ్యులు. ఈ కార్యక్రమంలో మాధవరం శ్రీనివాస రావు, మేకల సుదర్శన్, చెదురువల్లి శ్రీనివాస్ గౌడ్, ముసలి బాలరాజ్, చేరుకుల రాజు యాదవ్, అరిగే శ్రీనివాస్, అంకెనపల్లి రాము, రవీందర్ గౌడ్, తూర్పతి కృష్ణవేణి, విద్యాకల్పన, బాషుపాక నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

## భారత సైన్యానికి సంఘీభావం తెలిపిన ప్రజలు





భారత సైన్యానికి సంఘీభావం తెలుపుతూ హైదర్ గూడ లో ర్యాలీ నిర్వహించిన జనహిత స్వచ్ఛంద సంస్థ సభ్యులు

బుద్వేల్, మే 13(ప్రభాత ఉదయం): దేశం కోసం ప్రాణాలను సైతం లెక్క చేయకుండ పోరాడుతూ, భారత దేశాన్ని విజయపథంలో నడుపుతున్న జవాన్లకు దేశ ప్రజలు అండగా నిలవాల్సిన అవసరం ఉందని, బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర నాయకురాలు కె. ఉమా మహేశ్వరీరెడ్డి అన్నారు. ఆపరేషన్ సిందూర్ లో పాల్గొన్న భారత దేశ త్రివిధ దళాల సైనికులకు సంఘీబావం తెలుపుతు హైదర్‌రీడ న్యూ ఫ్రెండ్స్ కాలనీ నుంచి జనప్రియ వరకు ర్యాలీ నిర్వహించారు. భారత దేశ జెండాలను చేతపట్టుకుని ఈ ర్యాలీలో పాల్గొన్నారు. పహల్గాం దాడిలో, యుద్ధంలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మలకు శాంతి కలుగాలని భగవంతున్ని ప్రార్ధించారు. ప్రధాని నరేంద్రమోడీ కి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనహిత స్వచ్ఛంద సంస్థ నిర్వాహకురాలు కె. ఉ మా మహేశ్వరీరెడ్డి తో పాటు పలువురు మహిళలు, య కులు పాల్గొన్నారు.



వినాయక్ నగర్ బస్తీలో పర్యటిస్తున్న బీ ఆర్ ఎస్ నాయకులు

## వినాయకనగర్ బస్తీలో బీఆర్ఎస్ నాయకుల పర్యటన

బుద్వేల్, మే 4(ప్రభాత ఉదయం): బీఆర్ఎస్ పార్టీ మైలార్దేవుపల్లి డివిజన్ అధ్యక్షుడు ఎస్.వెం కటేశ్ ఆద్వర్యంలో మంగళవారం మైలార్దేవుపల్లి వినాయకనగర్ కాలనీలో ఆ పార్టీ కార్యకర్తలు పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తమకు త్రాగునీరు సరిగ్గా రావడం లేదని, వీధి దీపాలు వెలుగడం లేదని, రోడ్లు సరిగ్గా లేవని స్తానికులు వాపోయారు. ఈ సందర్బంగా బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు ఎస్ వెంకటేశ్, నాయకులు అక్కెం రాఘవేందర్ యాదవ్. నోముల రాము యాదవ్ మాట్లాడుతూ, ప్రజా ప్రతినిధులు వినాయకనగర్ సమీపంలోనే నివసిస్తున్నప్పటికి అనేక సమస్యలు ఈ బస్తీలో ఉన్నాయన్నారు. వాటిని పరిష్కరించాలని సూచించారు. అధికారులు పేదలు నివసించే ప్రాం తాలలో పర్యటించి సమస్యలను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు సోమ శ్రీనివాస్ గుప్తా, రాజేశ్ యాదవ్. అరుణ్ ముదిరాజ్, ఎడ్లకాడి సూర్యం. కొంపల్లి జగదీశ్, చిరంజీవి, ఈర్లపల్లి ప్రవీణ్, భగవాన్దాస్, సరితా మహేశ్. భూదేవి, వెంకటరమణ, అరుణ, లక్ష్మీదేవమ్మ తదితరులు పాల్గొన్నారు.

